www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | మంగళవారం | 12 నవంబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :05 వేల : 5.00




# దేశానికి హిందూ ముస్లింలే బలం



- మోదీ మరింత బలపడితే
- రాజ్యాంగాన్ని మార్చేస్తారు
- దేశంలో మోదీ, గాంధీ రెండు కుటుంబాలే ఉన్నాయి
- మోదీని ఓడించడం రాహుల్
- గాంధీకే సాధ్యం - మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడంలో రాష్ట్రంలోని హిందూ ముస్లింలను ప్రభుత్వం రెండు కళ్లలా భావిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అందరి సహకారం కావాలని కోరారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, దేశంలో ఆధునిక విద్యకు మౌలానా అబుల్ కలాం బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో 11 సంవత్సరాల పాటు విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా గారు దేశానికి అత్యుత్తమ విద్యా విధానాన్ని అందించారని చెప్పారు. హిందూ ముస్లింల మధ్య విభజన రాజకీయాలు దేశానికి నష్టం చేకూర్చుతుందని, అలాంటివి దేశాన్ని బలహీనపరిచే చర్యలుగా వివరించారు. తమ ప్రభుత్వంలో మైనారిటీలకు తగిన ప్రాధాన్యతను ఇస్తున్నామని అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ రూపొందించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను సీఎంగారు ప్రారంభించారు. 2019 నుంచి 2024 వరకు ప్రతి ఏటా అందించే మౌలానా అబుల్ కలాం ఆజాద్ అవార్డులను, మఖ్దూమ్ అవార్డును, 21 మంది ప్రముఖులకు లైఫ్‌టైమ్ అవార్డులను ఈ వేదిక నుంచి సీఎంగారి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ ఆమెర్ అలీ ఖాన్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ప్రెసిడెంట్ ఫహీమ్ ఖురేషీ, తెలంగాణ ఉర్దూ అకాడమీ ప్రెసిడెంట్ తాహెర్ బిన్ అహ్మదు, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, ఇతర నేతలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్య వైద్య రంగాల్లో విశేషమైన సేవలు అందిస్తున్న క్రైస్తవ మిషనరీలు







హైదరాబాద్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : విద్య, వైద్య రంగాల్లో విశేషమైన సేవలు అందిస్తున్న క్రైస్తవ మిషనరీలు ఇకనుంచి సమాజానికి నష్టం చేస్తున్న మాదక ద్రవ్యాలను రూపుమాపడంలోనూ తమ వంతు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు.కల్వరి టెంపుల్ చర్చ్ పాస్టర్ డాక్టర్ పి. సతీష్ కుమార్ వాక్యపరిచర్యలో 35 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కృతజ్ఞత మహిమోత్సవంలో ముఖ్యమంత్రి గారు పాల్గొని ప్రసంగించారు.యువత వ్యసనాలకు బానిస కావడం వల్ల సమాజానికి తీరని నష్టం వాటిల్లుతుందని, మాదక ద్రవ్యాలను రూపుమాపడంలో ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ దైవ సేవకుల సందేశాల్లోనూ ఈ అంశాన్ని ఒక బాధ్యతగా తీసుకుని మార్గనిర్దేశం చేయాలని కోరారు.భారతదేశం మత సామరస్యానికి ప్రతీక. ఎవరికి ఏ విశ్వాసంపై నమ్మకం ఉంటుందో ఆ విశ్వాసం ప్రకారం నడుచుకునే స్వేచ్ఛ ఉందని అన్నారు. ఆ స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, రాష్ట్రంలో మత వివక్షకు తావు లేదని అన్నారు. క్రైస్తవ మిషనరీస్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న విద్యా సంస్థలు, ఆస్పత్రులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. భారతీయ సంస్కృతి ఎంతో బలమైనదని, కుల, మతాలకు అతీతంగా ఇక్కడ అందరికీ గౌరవం ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు.

# తెలంగాణ వారికే ప్రాధాన్యత

- చిత్రరిశ్రమ కేవలం ఐదారుగురు పెద్దలదే కాదన్న మంత్రి
- తెలంగాణ వాళ్లు మాభూమి నుంచి బలగం వరకు గొప్ప సినిమాలు తీశారన్న మంత్రి
- రాష్ట్రంలో సినిమా మరింత అభివృద్ధి చెందాలన్నదే తమ ఆకాంక్ష అన్న మంత్రి



హైదరాబాద్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : 'చిత్రపురి' నూతన ఫ్లాట్లపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన చేశారు. ఇక్కడ కట్టే ఫ్లాట్లలో తెలంగాణ వారికే ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమ అంటే కేవలం ఐదారుగురు పెద్దలది మాత్రమే కాదని గుర్తించాలన్నారు. తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ మిగతా 2 లో..

# 'అమృత్ టెండర్ల' అవినీతిపై విచారణ చేపట్టండి

- సిఎం రేవంత్పై చట్టపరంగా చర్యలు తీసుకోండి
- కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్కు కెటిఆర్ వినతి



హైదరాబాద్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : 'అమృత్ టెండర్ల'లో జరిగిన అవినీతిపైన పారదర్శకంగా విచారణ చేపట్టి, అవినీతికి పాల్పడిన సిఎం రేవంత్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకో వాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామా రావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. టెండర్లలో అక్రమాలు జరిగితే ఆ టెండర్లను రద్దు చేయా లని డిమాండ్ చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధనను ఉల్లంఘించి,తన బావమరిది సుజన్ రెడ్డికి చెందిన శోధాకంపెనీకి రూ.1,137 కోట్ల విలువ చేసే పనులను అప్పగించారని, ఏ మాత్రం అను భవం, అర్హతలేని ఆ సంస్థకు, కేవలం తన బావమరిది అనే ఓకే ఒక్క కారణంతో ఇంత పెద్ద పనులను కట్టబెట్టారని ఆరోపిం చారు. ఈ మేరకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ను న్యూఢిల్లీలో కెటిఆర్ నేతృత్వం లోని బిఆర్ఎస్ బృందం సోమవారం వినతిపత్రం అందజేంది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అమృత్ టెండర్లలో సిఎం రేవంత్రెడ్డి ఏ విధంగా అవినీతికి పాల్పడ్డారో ఆధారాలతో సహా కేంద్రమంత్రికి వివరించామని కెటిఆర్ ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. శోధా ఇన్ ఫ్రాక్చర్ లిమిటెడ్ 2021 %-% 2022 ఆర్థిక సంవ త్సరానికి కేవలం రూ. 2 కోట్ల 20 లక్షల లాభాన్ని మాత్రమే చూపించిందని, అలాంటి కంపెనీకి రూ. 1,137 కోట్ల పనులు ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. రూ.1137 కోట్ల పనుల్లో ఇండియన్ హ్యూమ్ పైప్స్ కో, లిమిటెడ్ అనే కంపెనీకి 20 శాతం పను లను, మిగతా 80 శాతం పనులను శోధా సంస్థ చేసేలా ఒప్పందం చేసుకున్నారని, మొత్తం ప్రాజెక్ట్ లో 80 శాతం పను లను ముఖ్యమంత్రి బావమరిది కంపెనీ కావటంతోనే ఇండియన్ హ్యూమ్ పైప్స్ లిమిటెడ్ సంస్థ శోధా సంస్థకు అప్పగించిందని వివరించారు. 'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' నిబంధనను ఉల్లంఘిస్తే ఎంతటి ప్రజా ప్రతినిధులపైనైనా వేటు వేయవచ్చని పేర్కొన్నారు. జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ గనుల కేటాయింపు, బిహారిలాల్ దోబ్రే వర్సెస్ రోషన్ లాల్ దోబ్రే కేసు (1983), ది శత్రుచర్ల చంద్రశేఖర్ రాజు వర్సెస్ వైరిచెర్ల ప్రదీప్ కుమార్ దేవ్ కేసు (2005), ది జయా బచ్చన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (2001), దివ్య ప్రకాష్ వర్సెస్ కులతార్ చంద్ రాణా (2003) కేసులను కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి నట్టు కెటిఆర్ తెలిపారు. సిఎం అవినీతిని అరికట్టాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్నదని, అధికార దుర్వినియోగం, అవినీతి నిరోధక చట్టాలను ఉపయోగించి తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కెటిఆర్ కేంద్ర మంత్రిని కోరారు.

# మూసీ ప్రాంతంలో మైనార్టీల ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేస్తోంది

- కాంగ్రెస్ మూసీ ప్రాంతంలో మైనార్టీల ఇళ్లను కూలుస్తోందని విమర్శ
- కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో గంగాజమున తెహజీబ్ పాలన సాగిందన్న కేటీఆర్
- బీఆర్ఎస్ హయాంలో మైనార్టీలకు పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చామని వెల్లడి



హైదరాబాద్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ పరీవాహక ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల ఇళ్లను కూలుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... హిందూ, ముస్లిం సహృద్భావనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో గంగాజమున తెహజీబ్ పాలన సాగిందని తెలిపారు. ఒకరినొకరు గౌరవించుకునే, సంస్కరించుకునే మంచి వాతావరణం ఉండేదన్నారు. గురుకులాలు మిగతా 2 లో..

# తెలంగాణ వారికే ప్రాధాన్యత

ప్రమాణ స్వీకారానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ వాళ్లు చాలా గొప్ప సినిమాలు తీశారని పేర్కొన్నారు. 'మాభూమి' నుంచి 'బలగం' వరకు తెలంగాణ వారు తీసినవే అన్నారు. రాష్ట్రంలో సినిమా మరింత అభివృద్ధి చెందాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. థియేటర్స్ ఇప్పించమని తన వద్దకు వచ్చే ప్రతి చిన్న సినిమా వారికి తనవంతు సహాయం చేస్తానన్నారు. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు 800 గజాల స్థలం ఇప్పించేందుకు ప్రభుత్వం తరపున ప్రయత్నం చేస్తానన్నారు. కాగా, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఆరోసారి చైర్మన్‌గా ఎన్నికైన రామకృష్ణ గౌడ్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ అసోసియేషన్ ద్వారా ఎంతోమందికి సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు.

---

# మూసీ ప్రాంతంలో మైనార్టీల ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేస్తోంది

దశను మార్చామన్నారు. మైనార్టీ విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో 2,751 మంది విద్యార్థులకు రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ లు ఇచ్చామన్నారు. నాంపల్లిలోని అనాథ శరణాలయానికి రూ.200 కోట్ల విలువ చేసే 2 ఎకరాల భూమి ఇచ్చామని తెలిపారు. మైనార్టీల కోసం ఆధునిక భవనాలు నిర్మించి ఇచ్చామన్నారు. మైనార్టీల సంక్షేమానికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా షాదీ ముబారక్ పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లికి సాయం చేశామన్నారు. ఇమాం, మౌజంలకు నెలకు రూ.5 వేల వేతనం ఇచ్చామని గుర్తు చేశారు. పదవుల్లోనూ మైనార్టీలకు తాము ప్రాధాన్యతను ఇచ్చామని తెలిపారు. మహమూద్ అలీనీ తొలి ఉపముఖ్యమంత్రిగా చేశామని చెప్పారు. వరంగల్‌కు... తొలిసారి ముస్లింకు డిప్యూటీ మేయర్ పదవిని ఇచ్చామని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ మొహబ్బత్ కీ దుకాన్ అంటూ మైనార్టీలపై విరుచుకుపడుతోందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ పాల్గొన్నారు.

---

## ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకుంటాం

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్**



హైదరాబాద్,నవంబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : హైడ్రా వ్యవస్థ దేశవ్యాప్తంగా రావాలనే చర్చ ప్రజల్లో మొదలైందని, ఇటీవల తన బెంగళూరు టూర్లో అక్కడి స్థానికులు హైడ్రా తరహా వ్యవస్థను కోరుకుంటున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైదరాబాద్ అశోక్ నగర్లోని సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఏదైనా మార్పు రావాలంటే యువతతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఏదైనా ఉద్యోగం కోసం ప్రయత్నించి రాకపోతే నిరుత్సాహ పడకుండా , దృఢసంకల్పంతో ప్రయత్నిస్తే విజయం సాధిస్తారన్నారు. మనం ఇతర దేశాలకు వెళ్ళినప్పుడు, మన దేశం ఎప్పుడు అలా మారుతుందో అని అనుకుంటామని%ి% కానీ మనం మారితే దేశం మారుతుందనే విషయాన్ని గ్రహించలేక పోతున్నామన్నారు. ప్రకృతిని కాపాడటమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని%ి% ఇందులో కొన్ని అడ్డంకులు ఎదురైనా తమ లక్ష్యాన్ని చేరుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అకాడమీలో నిర్వహించిన ప్రాజెక్ట్ కల్పతారు 3.0లో సెలెక్ట్ అయిన 200 మంది విద్యార్థులకు రంగనాథ్ యూపీఎస్సీ స్టడీ మెటీరియల్ అందజేశారు. మొదటి పది మందికి ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు అకాడమీ ఫౌండర్ బాలలత తెలిపారు.

---

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ కారుపై రాళ్లతో దాడి చేసిన రైతులు

- పార్మా విలేజ్ కోసం భూములిచ్చే రైతులతో చర్చించేందుకు లగచర్లకు వచ్చిన కలెక్టర్
- కలెక్టర్‌తో చర్చకు గ్రామం వెలుపల సభను ఏర్పాటు చేసిన అధికారులు
- ఆ తర్వాత చర్చలకు గ్రామంలోకి వెళ్లిన కలెక్టర్
- ఈ సమయంలో కలెక్టర్ వెనక్కి వెళ్లాలంటూ కారుపై రాళ్లతో దాడి



వికారాబాద,నవంబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కారుపై లగచర్ల గ్రామస్థులు రాళ్లు విసిరారు. ఫార్మా విలేజ్ కోసం భూములు ఇచ్చే రైతులతో చర్చించేందుకు స్థానిక తహసీల్దారుతో కలిసి కలెక్టర్ ఆ గ్రామానికి వచ్చారు. ఈ సమయంలో రైతులు వారి కారుపై రాళ్లతో దాడి చేశారు. ఫార్మా విలేజ్ భూసేకరణలో భాగంగా రైతులతో చర్చించేందుకు వారు వచ్చారు. లగచర్ల గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో అధికారులు గ్రామసభను పెట్టారు. గ్రామసభ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. ఊరి బయట చర్చలకు ఏర్పాట్లు చేయడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కలెక్టర్‌తో చర్చకు గ్రామం వెలుపల ఏర్పాటు చేసిన గ్రామసభకు రైతులు గైర్హాజరయ్యారు. గ్రామసభ వద్ద ఇద్దరు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో కలెక్టర్ గ్రామానికి వెళ్లారు. కలెక్టర్ గ్రామానికి రాగానే రైతులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనక్కి వెళ్లాలని కారుపై రాళ్లు విసిరారు. దీంతో కారు అద్దాలు పగిలాయి.

---

# లగచర్ల వాసులను తక్షణం విడుదల చేయాలి



హైదరాబాద్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎక్స్' వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ తీరు అమానుషమని ... లగచర్ల వాసులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లగచర్ల గ్రామానికి 300 మంది పోలీసులు చేరుకొని గ్రామస్థులను అరెస్టు చేయడం దారుణమన్నారు. ఫార్మా భూ సేకరణకు నిరాకరించిన వాళ్ళను పోలీసులతో బెదిరించాలని చూడడం సరికాదన్నారు. అర్ధరాత్రి పోలీసులతో ప్రభుత్వం దమనకాండ నిర్వహించడం సరైందికాదని.. ప్రభుత్వం తీరును ఖండిస్తున్నామని, ప్రజాభిప్రాయాన్ని తీలుసుకోకుండా భూసేకరణ చేపట్టడం వెనుక ఉన్న రేవంత్ రెడ్డి ఉద్దేశ్యం తెలియాలన్నారు. ముఖ్యమంత్రి వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేపడుతున్న భూసేకరణను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల అదుపులో ఉన్న గ్రామస్థులను, రైతులను తక్షణం విడుదల చేయాలని హరీశ్‌రావు మరోసారి డిమాండ్ చేశారు.

---

# సమగ్ర శిక్షా - డాటా ఎంట్రీ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి ఎన్నిక





హైదరాబాద్,నవంబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : టిజీఓ భవన్ నాంపల్లి, హైద్రాబాద్ లో సోమవారం నాడు తేదీ 10.11.2024న సమగ్ర శిక్షా డేటా ఎంట్రీ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ కి రాష్ట్ర అధ్యక్షులుగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలానికి చెందిన అనిల్ చారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,అదేవిదంగా రంగారెడ్డి జిల్లా నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అమృత,వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ణాకర్ సిద్దిపేట,రాష్ట్రకోశాధికారి చంద్ర శేఖర్ గౌడ్-నల్గొండ,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ జగిత్యాల,రాష్ట్ర మహిళ అధ్యక్షులు జ్యోతి వరంగల్,రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెల్తూరి మల్లేష్-మహముబాబాద్,ముడుసు కనకయ్య వరంగల్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు పి నాగేంద్ర-నాగర్ కర్నూల్,తుమ్మ రాజేందర్- సిరిసిల్ల, ధనలక్ష్మి - సంగారెడ్డి,చంద్ర శేఖర్ గౌడ్ -మహబూబ్ నగర్ లను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు అనిల్ చారి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సిఎం ఇచ్చిన హామీ ప్రకారం మమ్మల్ని రెగ్యులర్ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

---

# ఆ దాడి వెనుక బీఆర్ఎస్ ప్రోద్బలం



భువనగిరి,నవంబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్‌పై నిన్న చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఒక కలెక్టర్‌పై దాడి చేయడం అంటేనే ప్రజాస్వామ్యం ఎటు పోతుందో అర్థం కావడం లేదని చెప్పారు. భువనగిరి కాంగ్రెస్ కార్యాలయంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... అధికారం పోయిన బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ఎలా అడ్డుకోవాలని దానిపైనే దృష్టి సారించారని అన్నారు. ఫార్మాసిటీ కోసం పబ్లిక్ ఇయర్ రింగ్ చేస్తున్న అధికారికి సమస్యలు ఉంటే చెప్పుకోవాలి కానీ దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. అధికారులపై దాడులు చేయడానికి బీఆర్ఎస్ ప్రోద్బలం కారణమని ఆరోపించారు. గత పదిహేళ్లు దోచుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేసిందని ఆరోపించారు. ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు. దేశంలో ఎక్కడ కూడా భూసేకరణ కోసం వెళ్లిన అధికారులపై దాడులు జరగలేదని చెప్పారు. ఇలాంటి వైఖరితో బీఆర్ఎస్ ఎలాంటి మెసేజ్‌ను ప్రజల్లోకి పంపిస్తుందో అర్థం చేసుకోవాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని మూడుసార్లు గెలిపించిన కొడంగల్ లాంటి ప్రాంతాల్లో అభివృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుకునేందుకు అధికారులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారితో పాటు ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం నిర్వహించ తలపెట్టిన భూ సేకరణ ప్రజాభిప్రాయ సమావేశం రణరంగంగా మారింది. రైతులతో మాట్లాడేందుకు తమ వాహనాలు దిగి సమావేశం జరిగే స్థలానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, కడా ప్రత్యేకాధికారులకు వ్యతిరేకంగా గోబ్యాక్, డౌన్ డౌన్ అంటూ రైతులు నినాదాలు చేస్తూ దూసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ సహ అ?క్కడకు వచ్చిన అధికారులు.. మీ సమస్య, డిమాం డ్లు చెప్పాలంటూ నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తున్నా వినిపించుకోకుండా ఆగ్రహంతో ఊగిపోయారు. అప్పటికీ అధికారులు సంయమనం కోల్పోకుండా రైతులతో మాట్లాడేందుకు ప్రయత్నించగా... సమావేశానికి వచ్చిన రైతులు, ప్రజలు ఆగ్రహంతో అధికారులపైకి దూసుకువచ్చారు. కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూ రు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిలను ముం దుకు తోస్తూ చాలా దురుసుగా వ్యవహరించారు. తమ ఎదురుగా ఉన్నది కలెక్టర్ అనీ కూడా చూడకుండా రణరంగం సృష్టించారు. ఊహించని పరిణామానికి అధికారులు, వారి వెంట వచ్చిన సిబ్బంది హాహాకారాలు, రైతుల ఆగ్రహావేశాలు, దూషణలతో లగచర్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఫార్మా కంపెనీ కోసం భూ సేకరణ చేపట్టేందుకు సోమవారం దుద్యాల మండలం, లగచర్లలో సమావేశం ఏర్పాటు చేశారు. భూములు కోల్పోతున్న పోలెపల్లి, హకీంపేట్, పులిచర్ల కుంట తండా, రోటిబండ తండా, లగచర్ల గ్రామాల రైతులు సమావేశాన్ని బహిష్కరించి.. నిరసనగా లగచర్లలోనే ఉండిపోయారు. సమావేశం ఏర్పాటు చేసిన స్థలం వద్దకు కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఇతర అధికారులు వెళ్లగా అక్కడ కొందరు రైతులు మాత్రమే ఉన్నారు. రైతులు ఎక్కడున్నారని అక్కడున్న వారిని ప్రశ్నించగా, రైతులందరూ లగచర్ల గ్రామంలో ఉన్నారు, అక్కడికి వచ్చి మాట్లాడాలంటూ లగచర్లకు చెందిన బోగమోని సురేశ్‌తో పాటు అక్కడున్న మరికొందరు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి లగచర్లకు వాహనాల్లో చేరుకున్నారు. అధికారులు వాహనాల్లో నుంచి దిగుతుండగానే అక్కడున్న రైతులు ఒక్కసారిగా కలెక్టర్ డౌన్, డౌన్, కలెక్టర్ గో బ్యాక్.. అంటూ నినాదాలు చేశారు. రైతుల ఆగ్రహాన్ని గుర్తించిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అ?ధికారులు రైతులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తుండగా, వినిపించుకోకుండా అధికారులపైకి దూసుకువచ్చారు. అధికారులు చెప్పేది వినిపించుకోకుండా ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. దీంతో డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి వెంటనే అప్రమత్తమై కలెక్టర్‌ను చాకచక్యంగా అక్కడి నుంచి కారులో పంపించేశారు.ల్ని రెగ్యులర్ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్ మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలి

- లక్ష్య సాధన కోసం ఇప్పటినుండే కృషి చెయ్యాలి
- సీబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ










సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి భారిన పడకుండా, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఇష్ట గ్రూప్ న్యూ క్యాంపస్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులను గురువులను గౌరవిస్తూ ఏకగ్రతతో చదవి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. లక్ష్య సాధన కోసం ఇప్పటినుండే కృషి చెయ్యాలని అన్నారు. సామాజానికి హాని కలిగిస్తున్న డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి తమ లక్ష్యాలను చేరుకుని సమాజానికి దేశానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రతి ఒక్కరు పరిష్కార దిశలో అడుగులు వేస్తూ, ప్రతి దానిని శాస్త్రీయ దృక్పథం తో ఆలోచించి, సమస్యల పరిష్కార మార్గం వైపు పయనించాలని అన్నారు. ఏ పని చేసిన ఇష్టపడి చేస్తే విజయం మీ సొంతం అవుతుందని అయన అన్నారు. మనసు, బుద్ధి, హృదయంతో ఆలోచించి చేస్తే అద్భుతమైన విజయాలు సాధిస్తారని అన్నారు. ఈ రెండు సంవత్సరాలు ఇష్టపడి చదివితే విజయం మీ ముందుంటుందన్నారు. ఎవరితో అయితే స్నేహం చేస్తే విలువ పెరుగుతుందో వారి స్నేహం గొప్పదని అలాంటి వారితో స్నేహం చేయాలని అన్నారు. కాబట్టి మీ జీవిత లక్ష్యం ప్రతి ఒక్క విద్యార్థి దేశానికి ఆదర్శంగా నిలవాలని వారు కొనియాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చదువులో ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ రామయ్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కార్తీక్, ఇష్టా ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ వినోద్ కుమార్ , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి కిరణ్ రెడ్డి, అకడమిక్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రావు, వైస్ ప్రిన్సిపల్ ఇబ్రహీం, కళాశాల అధ్యాపకుల బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇండ్ల స్థలల కొరకై ప్రభుత్వ స్థలంలో గుడిసెలు






జహీరాబాద్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ పట్టణంలో అరువులైన నిరుపేదలకు ఇండ్ల స్థలల ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వయించడం జరిగింది.సమావేశంలో సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి.కునంనేని సాంబ శివరవు గారు మాట్లాడుతూ పట్టణంలో హారువులైన నిరుపేదలకు ఇండ్ల స్థలల ఇవ్వాలని ఆయన అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఇండ్ల స్థలల కొరకై అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన అధికారుల్లో ఉలుకు లేదు పలుకు లేదు అందుకని ప్రభుత్వ స్థలాలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్ర జండాలు పతి గుడిసెలు వేస్తామని ఆయన అన్నారు.ఒకే కుటుంబంలో నలుగురు అన్న తమ్ముళ్ల నివాసముంటున్న వారికి ఇరుకుగా ఉండవలసి వస్తుంది అందుకని ప్రభుత్వ స్థలలో హారువులైన నిరుపేదల కొరకై ఇద్యమిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమములో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.టి.నర్సింహ సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.ప్రకాష్ రావు సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలలొద్దిన్ సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు, అజార్,ఆనంద్ చిరంజీవి,అశోక్,రూబిన,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలి

- పిచ్చి మొక్కలతో ప్రయాణికులు ఇబ్బందులు




నారాయణఖేడ్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలని రోడ్డు మరమ్మతులు చేయాలని నిన్న రవాణా మరియు భవన శాఖ అధికారి నర్సింలు కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా సిపిఎం ఏరియా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ నుండి రాయిపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు చెట్లు రోడ్డుకు రెండువైపులా విస్తరించడంతో పెద్ద వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు చిన్న వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు టర్నింగ్ పాయింట్ లో మరి పొదలుఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు ఈ విషయం రవాణా మరియు భావన శాఖ నారాయణఖేడ్ అధికారి నర్సింలు దృష్టికి తీసుకెళ్లడంతో కాంట్రాక్టు 13 తారీకు లాస్ట్ ఉంది కాబట్టి ఎవరైనా కాంట్రాక్ట్ తీసుకుంటే పనులు తొందరగా చేస్తామని అన్నారు కానీ కాంట్రాక్టు గురించి అధికారులు పేపర్ స్టేట్మెంట్ ఇవ్వకపోవడం అంటే పాలకవర్గం వారి కోసమే కాంట్రాక్టు వ్యవస్థ ఉన్నట్టు అనిపిస్తుంది అధికారులు వెంటనే రోడ్డు కాంటాక్ట్ తీసుకోవాలని ప్రెస్ మీట్ ఇవ్వాలని అన్నారు.

---

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడమే లక్ష్యం


- నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్




నారాయణఖేడ్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన ఎంఐఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీతో పాటు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా ఎంఐఎం పార్టీ పోటీ చేయబోతోందని తెలిపారు. ఎంఐఎం పార్టీ అధినేత పార్లమెంటు సభ్యులు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ సూచనల మేరకు నారాయణఖేడ్లో ఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని వివరించారు. నారాయణఖేడ్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎంఐఎం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటేందుకు కార్యకర్తలు కష్టపడాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆదరణ పొందేలా కుల, మతాలకు అతీతంగా ప్రజాసేవ అందించే దిశగా ఎంఐఎం పార్టీ నారాయణఖేడ్లో పనిచేస్తోందని మోహీద్ పటేల్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా ఎంఐఎం పార్టీ కార్యకర్తలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజద్, చంద్ పాషా, అబ్దుల్ జబ్బార్, యువ నాయకులు సల్మాన్ పటేల్, ఇమ్రాన్ పటేల్, అబ్దుల్ అహద్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

---

# సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వికలాంగుల వివరాలు సేకరించాలి



నారాయణఖేడ్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో 21రకాల వికలాంగుల వివరాలు నమోదు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి కోరుతుంది. కుటుంబ యజమాని మరియు కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి పార్ట్ -1 ఫారంలో 13వ నెంబర్ కలామ్ లో మీరు దివ్యంగులా అని అడిగారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21రకాల వైకాల్యలను గుర్తించింది. సర్వే పత్రంలోని కలామ్ 13 లో కోడ్ నింపడానికి షెడ్యూల్ నింపడానికి సూచనలు పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్ బుక్ ఇచ్చారు. హ్యాండ్ బుక్ లో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన సర్వేలో 21రకాల వికలాంగులను విస్మరించడం దురదృష్టకారం.సర్వేలో 21రకాల వికలాంగుల వివరాలు సేకరించడానికి ప్రతి వైకల్యానికి ఒక్క కోడ్ ఉండాల్సిన అవసరం ఉంది. 21రకాల వైకాల్యలకు వెంటనే కోడ్ లు కేటాయించి సర్వే కొనసాగించాలని కోరుతున్నాము.వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా సంగారెడ్డి కమిటీ అధ్యక్షుడు బసవరాజ్ పటేల్ కోశాధికారి ఇస్మాయిల్ నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు ప్రకాష్ నాగద్గిద్ద అధ్యక్షుడు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు కరువు

- చాలీచాలని వేతనలతో కాలం వెల్లడిస్తున్న అంగన్వాడీలు
- ఇప్పటికైనా కనీస వేతనం 26 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్న అంగన్వాడి టీచర్లు






పుల్కల్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలో అంగన్వాడి సెంటర్లు సుమారు 75 సెంటర్లు ఉన్నాయి. అందులో విద్యార్థులు సుమారు నాలుగు వేలకు పైబడి పిల్లలు అంగన్వాడీ సెంటర్లలో విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి అంగన్వాడి సెంటర్ల టీచర్లు ఆయాలు అనునిత్యం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిగా ఆహారం అందించడంతోపాటు చిన్నపిల్లల బాగోవులు చూసుకునే బాధ్యత వీరిపై ఎంతైనా ఉంది. వీరు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యార్థులకు ఆయా రకాల చిత్రాలతో పాటు ఏబిసిడిలను నేర్పడేమే కాకుండా ఇతర వస్తువులతో వారికి అర్థమయ్యే రీతిలో విద్యను అందిస్తున్నారు. కానీ ఇంత చేసినా వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించవలసి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం టీచర్లకు ప్రతినెల 13వేల రూపాయలు టీచర్లకు అలాగే ఆయనకు కేవలం రూ 7800 వందల రూపాయలు అందించడం ఎంతవరకు సమంజసం అని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఎలాంటి సర్వే చేయాలన్నా అట్టి సర్వేలకు అంగన్వాడి సెంట్రల్ టీచర్లను వాడుకొని పొద్దస్తమానం పని చేయించుకుంటున్నారని వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కావున ఇప్పటికైనా తమను ప్రభుత్వం గుర్తించి చట్టం ప్రకారం నెలసరి వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని అలాగే ఆయాలకు 25 వేల రూపాయలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో తిరిగిరా ధరలకు అనుకూలంగా తమకు వచ్చే 13 వేల రూపాయలు ఏ మాత్రం సరిపోవడం లేక తమ కుటుంబాలు అర్థాకళితో అలమటిస్తున్న మనీ ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నెలసరి వేతనం రూ 26, 000 చెల్లించాలని పలు సంఘాల నాయకులు కోరుతున్నారు.

---

# సొంత ఖర్చులతో రోడ్లు వేయించిన లింగయ్య

- ప్రజాసేవ చేయడమే తమ ధ్యేయం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి లింగయ్య



పుల్కల్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : పుల్కల్ మండల పరిధిలోని పెద్దరెడ్డిపేట గ్రామంలో నీ నాలుగో వార్డులో రోడ్డు లేక అక్కడి ప్రజలు ముఖ్యంగా రైతులు రైతు కూలీలు పనులకు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడవలసి ఉండేది ఇట్టి విషయాన్ని అక్కడి వార్డు సభ్యులు పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో స్థానిక పెద్దరెడ్డిపేట గ్రామంలో ఉంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి లింగయ్య దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి తమ సొంత ఖర్చులతో నాలుగో వార్డులో మొరం వేయించి ట్రాక్టర్ సహాయంతో చదును చేశారు. దీంతో కాలనీవాసులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి ప్రజాసేవ చేసే వారిని రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కుమ్మరి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని గ్రామస్తులు తెలిపారు. ఇకముందు కూడా ఇలాంటి ప్రజాసేవ పనులు మరెన్నో చేయాలని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మండలంలో ఎక్కడి లేనివిధంగా పెద్ద రెడ్డి పేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామ ప్రజలు అంటున్నారు. ఇలాంటి ప్రజాసేవ చేయడం పట్ల కుమ్మరి లింగయ్య కు నాల్గవ వార్డు సభ్యులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఇంతవరకు గ్రామాన్ని ఏలిన నాయకులు చేయ ని పనులు లింగయ్య చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

---

# జాతీయ స్థాయికి ఎంపికైన సిరిపుర పాఠశాల విద్యార్థులు





హత్నూర,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక ఇవ్వడం హర్షించదగ్గ విషయమని సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సిరిపురం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి చదువుతున్న ఎం.హరి ప్రసాద్, ఎనిమిదో తరగతికి చెందిన కాలే నాగేశ్వరి ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఉష్షు పోటీలకు ఎంపిక అయ్యారు. సోమవారం ఈ సందర్భంగా పాఠశాలలో ఇద్దరు విద్యార్థులను మాజీ సర్పంచ్ నరేందర్ శాలువాతో సన్మానించారు. డిసెంబర్ నెలలో ఢిల్లీలో నిర్వహిస్తున్న పోటీలలో హరి ప్రసాద్, పంజాబ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న పోటీలలో నాగేశ్వరి పాల్గొననున్నారని, ఉష్షు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గ్రాండ్ మాస్టర్ పోచయ్య తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముబారక్పూర్ (బి) లో బంగారు మైసమ్మ జాతర



సదాశివపేట,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండలంలోని ముబారక్( బి )గ్రామంలో వెలసిన బంగారు మైసమ్మ జాతర గత 17 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ జాతరకు చుట్టుపక్కల 5 గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మహిళలు అధిక సంఖ్యలో బోనాల సమర్పించడం జరుగుతుంది. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులను చెల్లించుకుంటారు. అమ్మ వారి ఆశీస్సులు తమపై ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామల%శీ%గా ఉండాలని భక్తులు కోరుకుంటారు. ఈ జాతర 17 సంవత్సరాల నుండి హైదరాబాదు వాస్తవ్యులు ఆధ్వర్యంలో జాతరను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.

---

# బిఆర్ఎస్ కార్యకర్త అనారోగ్యంతో మృతి




సదాశివపేట,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండలము మెలగిరిపేట గ్రామ బిఆర్ఎస్ కార్యకర్త మైలారం గోవింద్ రెడ్డి ఈ నెల మంగళవారం నాడు అనారోగ్యంతో హాస్పిటల్లో మరణించడం జరిగింది. సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ సోమవారం నాడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. గోవింద్ రెడ్డి తనయుడు సుభాన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు సంగారెడ్డి, గోపాల్ రెడ్డి, భీమ్ రెడ్డి లను అడిగి బాగోగులు తెలుసుకున్నారు. వారిని పరామర్శించిన సందర్భంలో మండల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి అరిఫుద్దీన్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సర్పంచ్ మంజుల హనుమంత్ రెడ్డి ఎక్స్ సర్పంచ్ నాగిరెడ్డి ,లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ రమేష్ కార్యకర్తలు వీరారెడ్డి, వెంకటరెడ్డి, అశోక్ ఆంజనేయులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

---

# జిన్నింగ్ మిల్లుల పత్తి కొనుగోలు నిరసనలతో నష్టపోతున్న రైతులు

- తక్షణమే సిసిఐ, జిన్నింగ్ మిల్లులు మద్దతు ధరలకు కొనుగోలులు ప్రారంభించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



సంగారెడ్డి,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో జిన్నింగ్ మిల్లులు అకస్మకింగ పత్తి కొనుగోలులు బంద్ పెట్టి, నిరసన తెలియజేయడం వలన రైతులు ఆర్థికంగా పెద్దఎత్తున నష్టపోతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నింగ్ మిల్లుల యజమానులు సిసిఐ, ప్రభుత్వ విధానాలు వ్యతిరేకంగా ఉంటే వాటిని పరిష్కరించుకోవడానికి ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి తప్ప, పత్తి కొనుగోలులును నిరాకరించడం సరైన చర్య కాదని జయరాజు అన్నారు జిన్నింగ్ మిల్లుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి కొనుగోలులు ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలోని 318 జిన్నింగ్ మిల్లులు సోమవారం నుండి అకస్మిక నిరసలు తెలియజేస్తూ, పత్తి కొనుగోలు నిలిపి వేశాయి. ప్రస్తుతం మార్కెట్లకు మిల్లుల కు లక్షల బస్తాలలో పత్తి వస్తున్నది. దీపావళికి నెల రోజుల ముందు నుండే మార్కెట్లకు పత్తి అమ్మకానికి రైతులు తెస్తున్నారు. కానీ వ్యాపారస్తులు దీపావళి నుండి కొనుగోలులు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తి క్వింటాళ్ళకు మద్దతు ధర రూ.7521లుగా నిర్ణయించినప్పటికి, చాలా సందర్భాలలో రూ.6000 నుండి రూ.6800 వరకు మాత్రమే కొనుగోలులు సాగించారు. నాణ్యత ప్రమాణాల పేరు చెప్పి, తేమ 8 శాతానికి మించి ఉన్నదని, ఫారిన్ 4 శాతానికి మించి ఉన్నదని మద్దతు ధరలు తగ్గించి కొనుగోలులు చేస్తున్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతి మార్కెట్లో తన కొనుగోలు కేంద్రాన్ని తెరచి కేంద్ర నిబంధనల ప్రకారం గల పత్తిని మద్దతు ధరలకు కొనుగోలు చేయాలి. కానీ సిసిఐ కొనుగోలు చేయకపోవడం వలన, నిబంధనలను పాటించకపోవడం వలన జిన్నింగ్ మిల్లులు కొనుగోలులు చేస్తున్నాయి. జిన్నింగ్ మిల్లుల ఆరోపణల ప్రకారం " జిల్లాలోని నిర్ణయించిన మిల్లులు కొనుగోలు చేసిన తరువాతనే మిగిలిన మిల్లులు కొనుగోలు చేయాలనే నిబంధన విధించారని, ప్రభుత్వం మార్క్ఫెడ్, సిసిఐ నిర్ణయంపై ఎలాంటి అభ్యంతరం చేప్పలేదని, అందువలన తాము పత్తి కొనుగోలు చేయకుండా నిరసన తెలుపుతున్నామని" ప్రకటించారు. ఇది వ్యాపారుల మధ్య పరిష్కరించుకోవాల్సిన సమస్య. పత్తి కొనుగోలులు ఆపడం వలన ఆకాల వర్షాలకు, మంచుకు, తేమ అశించి, మార్కెట్కు వచ్చిన పత్తి దెబ్బతింటుంది. ఈ సంవత్సరం అతి వర్షాల వలన పత్తి ఉత్పత్తి ఎకరాకు 5 నుండి 8క్వింటాళ్ళకు మించి దిగుబడి రాలేదు. కొన్ని ప్రాంతాలలో 2, 3 కాతలే వస్తున్నాయి. ఎకరాకు 50 నుండి 60 వేల పెట్టుబడి పెట్టారు. పెట్టుబడి రావాలంటే కనీసం ఎకరాకు 10 క్వింటాళ్ళ దిగుబడి రావాలి. ఒకవైపున రైతులు నష్టపోయి ఉన్న పరిస్థితులలో మార్కెట్లలో కొనుగోలులు ఆపడం మరింత నష్టం కలిగిస్తుంది. " మూలిగేనక్కపై తాటికాయపడ్డట్లు" పంటలు దెబ్బతినప్పుడు కొలుగోలులు ఆపడం సిసిఐ, ప్రభుత్వం మరియు జిన్నింగ్ మిల్లులు కలిసి మరింత నష్టపరచడం జరుగుతున్నది. గతంలో మద్దతు ధరలకు తక్కువకు కొనుగోలులు చేసిన జిన్నింగ్ మిల్లులు, అదే రోజు మద్దతు ధరలకు సిసిఐకి అమ్మి లాభాలు గడిరచిన చరిత్ర ఉంది. ప్రస్తుతం మార్కెట్కు వస్తున్న పత్తి ఒత్తిడిని చూసి, కుంటిసాకులతో రైతులకు నష్టపరచడానికి చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని, ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించి, మద్దతు ధరలకు కొనుగోలు సాగించాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

# ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర కిట్ల పంపిణీ

**- పేదలకు కిట్లను అందించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరి దేవేందర్ రాజు**



జహీరాబాద్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : పేద, మధ్యతరగతి, వృద్ధులు, విదవలు, ఇంటికి ఎలాంటి పెద్ద దిక్కు లేకుండా ఉంటున్న ప్రజలు ఆకలితో అల్లాడకుండా చూడాలనే గొప్ప ఉద్దేశంతో ఎం డి ఆర్ ఫౌండేషన్ ప్రతి నెలా నిత్యావసర సరుకుల కిట్లను అందిస్తోంది. ఇందులో భాగంగా పేదలకు ఎం డి ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ మాదిరి దేవేందర్ రాజు తన చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. కూలీ నాలీ చేసుకొని బతికే పేదలకు నిత్యావసర సరుకుల ఖర్చు భారం తగ్గించేలా ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. గత కొన్నేళ్లుగా ఈ పంపిణీ సజావుగా కొనసాగుతోంది. ప్రతి నెలా ఇలా సరుకులు ఇవ్వడం వల్ల తమకు గొప్ప ఊరట దక్కుతోందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులకు పసుపు అంటుకునే ఉచ్చులు గురించి అవగాహనా కార్యక్రమం




జహీరాబాద్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : మల్లా రెడ్డి యూనివర్సిటీ లో బి ఎస్ సి హార్టికల్చర్ చదువుతున్న విద్యార్థులం మూడు నేలల శిక్షణ కార్యక్రమం(వ్యవసాయ విద్యార్థుల గ్రామీణ ఖుషీ అనుభవ కార్యక్రమమ్ లో భాగంగ పసుపు అంటుకునే ఉచ్చులు (జిగుడు అట్ట ముక్కలూ ) ద్వార తేల్ల దోమ,ఆకు పచ్చ దోమ,పెను బంక పురుగులను నియంత్రించడంలో చాలా ఉపయోగ పడతాయి.జిగుడు అట్ట ముక్కలూ ద్వార పంట నష్టాన్ని తగ్గించవచ్చు వీటిని ఒక ఎకరానికి నాలుగు నుండి ఎనిమిది అంటుకునే ఉచ్చులు వరుకు అమలుపరుచుకోవచ్చు ఇటీవలే బొప్పాయి పంటలో తెల్ల దోమ వల్ల వైరస్ వచ్చి చాలా నష్టం జరిగింది రంజోల్ రైతులు అందరు పంట మోతాన్ని తీసేయాల్సిన పరిస్థితి వచ్చింది.వ్యవసాయ విద్యార్థుల గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం లో బాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి – ప్రదీప్ కుమార్ రావు మల్లారెడ్డి విద్యార్థులు– ప్రీతి, పూజిత, ప్రైసీ, వైష్ణవి, స్నేహిత, అలేఖ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 39 ఫిర్యాదులు సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు

**- అదనపు కలెక్టర్ మాధురి**



సంగారెడ్డి,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 ఫిర్యాదులు అందాయని అదనపు కలెక్టర్ తెలిపారు . జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డి ఆర్ ఓ పద్మజ రాణి, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి కార్యక్రమం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంచేలా సత్వరమే పరిష్కారం చూపాలని అన్నారు. ప్రజల కష్టాలు, అవసరాలపై స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పిర్యాదులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు . అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ను సన్మానించిన మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ మక్సూద్



రాయికోడ్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నాగ్వర్ గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గా ఎన్నికైన గొల్ల అంజయ్యను ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారిన ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ మక్సూద్ మరియు మాజీ యంపిటిసి పండరి. వారు మాట్లాడుతూ మండలంలో కూలి పోయిన గ్రంథాలయం స్థానంలో కొత్తది నిర్మించి విద్యార్థులకు, విద్యావంతులకు ఉపయోగపడాలన్నారు.

# రాయికోడ్ 108అంబులెన్సులో మహిళా కాన్పు



రాయికోడ్,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని శంశోద్దీన్ పూర్ గ్రామానికి చెందిన సోనీ సోమవారం నాడు పురిటి నొప్పులతో బాధపడుతూ 108 అంబులెన్సుకు ఫోన్ చేయడంతో వారు సకాలంలో స్పందించి వెంటనే వారి దగ్గరికి చేరుకొనే సరికి నొప్పులు ఎక్కువ అవ్వడం తో అక్కడే సోనికి ఈఎంటి అరుణ్ పురుడు పోయడం జరిగింది. తల్లి బిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారని వారిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయికోడ్ లో జాయిన్ చేయడం జరిగిందని ఈఎంటి అరుణ్,పైలట్ యాదుల్ తెలిపారు.

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా, పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సంగారెడ్డిలోని పద్మశాలి సంఘం జిల్లా కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు కొప్పెరి వెంకట హరి హర కిషన్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా సామల నాగలక్ష్మి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా గాజుల మల్లికార్జున్, సంగారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం నూతన గౌరవ అధ్యక్షులుగా కూచి దుర్గయ్య, అధ్యక్షులుగా గజేంద్రుల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కలివేముల సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలు, గుర్తింపుకార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకట హరి హర కిషన్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లా మహిళా, యువజన, పట్టణ కమిటీలను పూర్తిస్థాయి కమిటీల నిర్మాణం చేసి పద్మశాలీల అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గొంట్యాల పండరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గంజి మంజులత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అక్క రాఘవులు, జిల్లా కోశాధికారి పోల పుండరీకం జిల్లా కార్యవర్గ సభ్యులు, పద్మశాలీలు పాల్గొన్నారు.

# రైతులు మద్దతు ధర అడిగితే జైల్లో వేసిన ఘనత బిఅర్ ఎస్ పార్టీ ది

**- వరి వేస్తే ఉరి అన్నది బిఆర్ఎస్ కాదా**
**- జిల్లా కు హరీష్ రావ్ రాష్టానికి కేటీఆర్ పట్టిన శనీశ్వరులు**
**- రాష్టంలో 7750 వరి కొనుగోలు కేంద్రాలు 500 బోనస్ ఇచ్చిన ఏకైక రాష్టం తెలంగాణ**
**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొల్కూరి నర్సింహ రెడ్డి**




పటాన్‌చెరు,నవంబర్ 12 ( మెతుకు సీమ న్యూస్) : రైతులు మద్దతు ధర అడిగితే జైల్లో వేసిన ఘనత బిఅర్ ఎస్ పార్టీ ది కాదా అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొల్కూరి నర్సింహారెడ్డిఅన్నారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశం లో నర్సింహ రెడ్డి మాట్లాడుతూ బి అర్ ఎస్ ప్రభుత్వ హయంలో 2023 మే 1న పత్రికల్లో ప్రచురితం అయిన వార్తను చూపిస్తూ తడిసి ముద్దవుతున్న ధాన్యం సర్కారు కొనేదేప్పుడు అనే శీర్షికను చూపిస్తూ వరి వేస్తే ఊరి అని వరి వేస్తే రైతులకు జరిమాన అని గ్రామ పంచాయితీ నోటీస్ బోర్డుల పైన పెట్టిన ఘనత బి అర్ ఎస్ పార్టీ ది అన్నారు. తెలంగాణలో గత బిఅర్ ఎస్ ప్రభుత్వంలో 4500 వరి కొనుగోళ్లు సెంటర్లు పెడితే ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 7750 కొనుగోళ్లు సెంటర్లు తెరిచారని 66 లక్షల ఎకరాల్లో రైతులు వరి పంట వేశారని ఇది చరిత్ర కాద అన్నారు. రైతులకు 30 వేల కోట్ల రూపాయల తో ధాన్యం కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా వున్నారన్నారు. సన్న వరి కి 500 బోనస్ కలిపి 2850 క్వింటాలు కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వమని, 40 లక్షల రైతులకు 2 లక్షల రుణమాఫీ సుమారు 21 వేల కోట్ల రుణమాఫీ చేసి మిగిలిన రైతులకు రుణమాఫీ చేసి తీరుతుందన్నారు. మాజీ మంత్రులు హరీష్ రావ్, కేటీఆర్ జిల్లాకు రాష్ట్రానికి పట్టిన శనీశ్వరులని విమర్శించారు. సంగారెడ్డి జిల్లా నుండి పరిశ్రమల లాభాల్లో నుండి ప్రజా ప్రయోజనాలకు పెట్టే సియే, ఎస్సార్ ఫండ్స్ వందలాది కోట్లను సిరిసిల్ల సిద్దిపేట కు దొంగ లించుకు పోయినా ఘనత హరీష్ రావ్ కేటిర్ దే అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలు ముదిరాజ్, అక్షితూ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com